
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం, 21 జూన్ 2024
పేజీలు : 04

## హత్యయత్నానికి పాల్పడిన నిందితుల రిమాండ్!

లింగంపేట్,జూన్ 20 సూర్య, మేజర్ న్యూస్
హత్యయత్నం చేసిన నిందితులను గురువారం రిమాండ్ కు తరలించినట్లు లింగంపేట్ ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు. కుటుంబ కలహాలతో సోమవారం బోనాల గ్రామానికి చెందిన నీల స్వామిని హత్య యత్నం చేసి కత్తులతో గొంతు కోసిన నిందితులు నవీన్, సుధాకర్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు.



# అక్రమ లే అవుట్ లో విచారణ చేపట్టాలి.

♦ సిఎస్ కు వినతిపత్రం అందించిన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్
కామారెడ్డి పట్టణం, నియోజక వర్గ పరిధిలోని అక్రమ లేఅవుట్ ల విషయంలో విచారణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రటరీ) శాంతా కుమారికి కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి వినతి పత్రం అందజేసారు. కామారెడ్డి పట్టణంలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లె అవుట్ ల పై విచారణ చేపట్టాలని, అక్రమ కట్టడాలు విషయంలో విచారణ చేపట్టాలని, ఓపెన్ లాండ్ ల విషయంలో కొన్ని కబ్జాలకు గురయ్యాయని, మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి విషయంలో విచారణ చేపట్టాలని అన్నారు. పట్టణంలో కొన్ని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు కబ్జా కు గురయ్యాయని, అన్నింటి పై విచారణ చేపట్టి స్వాధీనం చేసుకోవాలని అన్నారు.



## పాఠశాల భవనాన్ని పరిశీలించిన పోచారం.



బాన్సువాడ, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్
బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించి, భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. విద్యార్థినుల సౌకర్యం కోసం నిర్మిస్తున్న టాయిలెట్స్ ను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, డి అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



♦ రోడ్డు ప్రమాదంలో బోధన్ విద్యుత్ శాఖ ఏఈ మృతి.
♦ జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య
♦ రోడ్డుపైకి పశువులు రాకుండ చర్యలు తీసుకోవాలి.

(మిగతా వివరాలు లోపలి పేజీలో)

# పాఠశాలలను తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్



పరిశుభ్రత పాటించడం వల్ల రోగాల బారి నుండి రక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. 14వ జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ముదాంగల్లీలోని జిల్లా పరిషద్ బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., కడుపులో నట్టలు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశభవిశ్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వం ఏటా ఫిబ్రవరి, జూన్ మాసాలలో రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తున్నదని అన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల కడుపులో పురుగులు, నట్టలు నశిస్తాయని, అనీమియాను నియంత్రించవచ్చని, పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగుతారని అన్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు 2,50,254 పిల్లలున్నారని గుర్తించడం జరిగిందని, వారికి వంద శాతం మాత్రలు అందించేలా కార్యాచరణ రూపొందించి నేడు మాత్రలు అందిస్తున్నామని, ఏదేని కారణం చేత ఈ రోజు మాత్రలు వేసుకోని వారికి తిరిగి ఈ నెల 20 న ఆల్బెండజోల్ మాత్రలు వేయించి వంద శాతం లక్ష్యం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను కలిపి ఇవ్వాలని , 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు చప్పరించేలా వేయించాలని అధికారులకు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో ఏ ఒక్కరి ని విడిచిపెట్టకుండా మాత్రలు వేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయించాలని, ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ఆల్బెండజోల్ మాత్రలు చాలా శ్రేష్ఠమైనవని, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు, ఇన్ఫెక్షన్ లు రాకుండా ఈ మాత్ర పనిచేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన టాయిలెట్ బ్లాక్స్, మంచినీటి ట్యాంక్, కుళాయిలు, తరగతి గదులలో లైట్లు, ఫాన్స్ ఏర్పాటు, కిటికీల మరమ్మత్తులు పనుల ప్రగతిని పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యురాలిని వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందిస్తున్న ఒక్క రూపాయి ఖర్చుకాకుండా శిక్షితులైన అధ్యాపకులచే బోధన గావిస్తున్నామని, విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ శుభ్రత పాటించకుండా చేతులు నోట్లో పెట్టు కోవడం, గోళ్ళ గిలుకోవడం, పాదరక్షలు లేకుండా మట్టిలో ఆడుకోవడం వల్ల కడుపులో పురుగులు పడే అవకాశముందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ పాఠశాల పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థినులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషిచేయాలని తమ వంతు సహకారమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వనిత, వార్డు కౌన్సిలర్ ప్రముఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చంద్ర శేఖర్, డీఈఓ రాజు,ఎంఈఓ ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో భారీ తనిఖీలు



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 20**

రాజంపేట మండలంలో అక్రమ మద్యం, కల్లు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కొందరు వ్యక్తులను అరెస్ట్ చేశామని జిల్లా ఆబ్కారీ శాఖాధికారి రవీందర్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన రాజంపేట మండల సమావేశంలో అక్రమ మద్యం, కల్తీ కల్లు పై చర్యలు లేవని వచ్చిన వార్తకు స్పందిస్తూ దోమకొండ ఆబ్కారీ ఇన్స్పెక్టర్ అక్రమ మద్యం, కల్తీ కల్లుపై నిఘా పెట్టి తరచూ దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జనవరి నుండి ఇప్పటి వరకు 6,72,115 విలువ గల అక్రమ మద్యం, కల్తీ కల్లు అమ్మకాలను స్వాధీనం చేసుకొని 18 కేసులు నమోదు చేయడంతో పాటు, ముగ్గురిని అరెస్ట్ చేశారని అన్నారు. కల్తీ కల్లు అని అనుమానాస్పదంగా ఉన్న 5 కల్లు నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపగా క్లోరల్ హైడ్రేడ్ కానీ డైజోఫామ్ కానీ కలుపలేదని నిర్ధారణ అయిందని అన్నారు. ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని లైసెన్స్ కలిగిన అన్ని కల్లు దుకాణాలను తరచూ తనిఖీ చేస్తూ కల్తీకల్లు అమ్మడం నేరమని, శిక్షార్హులని హెచ్చరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా అధికారులు తనిఖీ చేస్తున్నారని రవీందర్ రాజు తెలిపారు.

## సిడిపి నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాంతారావు



**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 20**

బిచ్కుంద మండలంలోని రాజుల గ్రామంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సి డి పి నిధులతో సి. సి రోడ్డు పనులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సమక్షంలో గ్రామ ఉప సర్పంచ్ హన్మంత్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో పాటు స్థానిక ప్రజలు నాయకులు పార్టీ శ్రేణులు సిద్రాం పటేల్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య



**రామారెడ్డి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామారెడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుందని ఎస్ఐ విజయ్ కొండ వెల్లడించారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామారెడ్డి గ్రామానికి చెందిన దండేబోయిన నర్సయ్య ( 78 ) గత ఐదు సంవత్సరాల నుంచి ఆరోగ్యం బాగాలేక ఇంటి వద్దనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎలాంటి పని చేయలేని స్థితిలో ఉండి అనారో గ్యంతో బాధపడుతుంటే వారు, గత మూడు సంవత్సరాల క్రితం తన కొడుకు - కోడలు మృతి చెందిన విషయంలో మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురైనారు . జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లోనే రెండవ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## మంచినీటి సరఫరా చేసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్




**కామారెడ్డి టౌన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 20**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భవాని నగర్ లో నీటి సమస్య తలెత్తడంతో గురువారం 18వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మీర్జా హఫీజ్ బేగ్ మంచినీటి ట్యాంకర్ ను పంపించి నీటి సమస్యను పరిష్కరించారు. కాలనీవాసుల నీటి సమస్య ఉందని తెలపడంతో వెంటనే స్పందించి సొంత డబ్బులతో వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేశారు. దీంతో కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

**ఎడపల్లి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి లో మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి వేతనాలు, మెస్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి, అప్పులు తీర్చలేక, వడ్డీ కట్టలేక ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని మండల విద్యా వనరుల కేంద్రం అధికారికి ఎడపల్లి మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం సమర్పించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అవసరమైన సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని మరియు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 10,000 రూపాయలు అమలు చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సిఐటియు ఎడపల్లి మండల గౌరవ అధ్యక్షుడు జంగం గంగాధర్ తెలిపారు. ఈనెల 24న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు దేరడి లక్ష్మి, గంగవ్వ, కె.లక్ష్మీ, టి.సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## నూలీ పురుగుల వల్ల రక్తహీనత సమస్య వస్తుంది

**బిక్కనూర్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

నూలి పురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత సమస్య ఏర్పడుతుందని, రక్తహీనత సమస్యను అధిగమించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు వారికి వేయడం జరిగిందని మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో, కళాశాలలో నూలీ పురుగు నివారణ మాత్రలను వేయడం జరిగిందన్నారు. గురువారం 14వ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, 19 సంవత్సరాల లోపు వారందరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చంద్రకాంత్ రెడ్డి, చంద్రకళ రాములు, సువర్ణ ప్రభాకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు




**సదాశివనగర్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరములో ప్రవేశాలకు తేది 21/06/2024 శుక్ర వారం రోజున స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. బై పి సి లో 15, సి ఇ సి లో 12 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**ఎడపల్లి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలము జాన్కంపేట్ గ్రామంలో గల అశోక్ సాగర్ చెరువులో ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకున్నది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోధన్ పట్టణం రాకాసిపేట్ కు చెందిన రమేష్ (35) రోజువారీ కూలీ నిర్వహిస్తూ, బ్రతుకు జీవనం సాగిస్తుండేవాడు. ఈ క్రమంలో కుటుంబంలో కలతలు రావడంతో జాన్కంపేట్ అశోక్ సాగర్ లో గురువారం దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రాజేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.



## రోడ్డుపైకి పశువులు రాకుండ చర్యలు తీసుకోవాలి.

**లింగంపేట్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

రోడ్లపైకి పశువులు రాకుండ అదికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. గత 20 రోజులగా లింగంపేట్ మండల కేంద్రంలోని ఎలారెడ్డి, కామారెడ్డి రహదారిపై రోడ్డుకు అడ్డంగా పశువులు పగలు, రాత్రుళ్ళు ఉంటూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. రాత్రిళ్ళు వాహనదారులు ఆదమరిచి వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పశువుల యజమానులకు సమాచారం అందించి పశువులను తీసుకపొయేలా అదికారులు పశువుల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బోధన్ విద్యుత్ శాఖ ఏఈ మృతి.

**బోధన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 20**

బోధన్ పట్టణ శివారులోని ఆటోనగర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోధన్ విద్యుత్తు శాఖ ఏఈ జి.రవిచంద్ర (47) మృతి చెందారు. బోధన్ రూరల్ ఏఈగా పని చేస్తున్న జి.రవిచంద్ర విధుల్లో భాగంగా గురువారం నిజామాబాద్ స్టోర్ కు వచ్చారు. తిరిగి బోధన్ కు వెళ్తుండగా మార్గమధ్యలో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలపాలైన ఆయన్ను 108లో నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.



## మండలాల వారీగా ప్రజాప్రతినిధులతో నాయకులతో జుక్కల్ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూడాలని సూచన.



**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 20**

జుక్కల్ నియోజకవర్గం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండలాల స్థాయి ప్రజా ప్రతినిధులు నాయకులతో సమీక్షా సమావేశాలను మండలాల వారీగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గురువారం నిర్వహించారు. సమీక్ష కార్యక్రమంలో భాగంగా బిచ్కుంద ప్రజా ప్రతినిధులు అధికార నాయకుల శ్రేణులతో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు సమస్యల పట్ల చర్చించి క్షేత్ర స్థాయిలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వ బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలతో పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ లేకుండా ప్రజల్లో ప్రభుత్వంపై దురభిప్రాయాలు రాకుండా ప్రజల మనసులను నొప్పించకుండా ప్రజలందరి మన్ననలు పొందేలా సమిష్టిగా కృషి చేస్తూ ఎవరికి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం తోనూ మసులుకొని ప్రజలకు ఎలాంటి హాని తలపెట్టకుండా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడేలా ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రజలకు హాని కలిగించే ఆటంకం సృష్టించే ఏ విషయంలోనూ తలదూర్చరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మరియు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విధంగా ప్రజా ప్రతినిధులను నాయకులను కార్యకర్తలను ప్రోత్సహించాలని, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మరియు పార్టీ కోసం కష్టపడే ప్రజా ప్రతినిధులు నాయకులు కిందిస్థాయి శ్రేణులకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్ తో పాటు సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప షర్కారు, సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు విట్టల్ రెడ్డి, షేక్ పాషా సెట్ నాయకులు తుకారాం నౌషా నాయక్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**బిక్కనూర్, జూన్ 20, సూర్య మెజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పిస్తుందని, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వెంకట్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బాబు, లోకేష్, మామిడి మధు ఉన్నారు



## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ శోభారాణి

**లింగంపేట్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం డిప్యూటీ డిఎం హెచ్ఓ శోభారాణి సందర్శించారు. అంగన్వాడీ టీచర్ హసీనా బేగంను చిన్న పిల్లల వివరాలు, పిల్లలకు ఆల్బండోస్ మాత్రలు ఏ విధంగా వేస్తారని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని కేజీబీవి హాస్టల్, మండలంలోని వివిధ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండోస్ మాత్రలు 10,232 మంది పిల్లలకు వేయడం జరిగిందని లింగంపేట్ వైద్యాధికారి హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**ఎల్లారెడ్డి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అధ్యక్షతన గురువారం ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ (ఇంజినీరింగ్), ఇరిగేషన్, విద్యుత్ శాఖ, డి ఆర్ డి ఓ, రెవెన్యూ, ఆర్టీసీ, డి డబ్లు ఓ (అంగన్వాడి) శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

నియోజకవర్గంలో వివిధ నిధుల ద్వారా జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి అని సూచించారు ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్లను తొందరగా పూర్తి చేసి లబ్ది దారులకు అందచేయాలి అని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో ఎలాంటి ఇబ్బంది ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల కొరత ఉన్నందున ఆ ఖాళీలను భర్తీ చేయాలనీ కోరారు. అందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున చెరువులు, తూముల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో అవసరమున్న చేక్ డ్యామ్ లు ప్రతిపాధనలు పంపాలి. అలాగే నియోజకవర్గం లో కాళేశ్వరం 22 ప్యాకెజీ పై ప్రక్షాళన చేసారనీ,ఎంత వరకు రైతులకు లబ్ది చేకూరుతుంది. ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది. ప్యాకేజీ కి అవసరం ఉన్న నిధులపై చర్చించారు. పోచారం ప్రాజెక్ట్ ను సుందరీకరణ,తో పాటు పూడిక తీత అంశాలపై అధికారులతో సమీక్షించారు. విద్యుత్ శాఖ అధికారుల పై వస్తున్న పిర్యాదుల పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. గ్రామాలలో ఒక్క క్షణం కూడా పవర్ కట్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గౌరారం సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రారంభించాలని ఆదేశించారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనీ గ్రామాలలో వున్న గృహాలపై 11 కెవి విద్యుత్ లైన్లను తొలగించే విధంగా ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తిచేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించడం పట్ల ఆలస్యం చేయకుండా త్వరగా ఇవ్వాలని సూచించారు. వడ్ల ఆరబోత విషయంపై కొత్తగా వస్తున్న టెక్నాలజీ తో తీసుకు వచ్చి మిషన్స్ తో రోడ్లపై అరబోతున్న సమస్యను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ఎమ్మార్వో ఆర్డీవో తో సమీక్షలో ధరణిలో జరిగిన తప్పులను, సరిదిద్దలాని ,పోడు భూముల పట్టాల పంపిణీ విషయంపై చర్చించారు. ఎమ్మార్వో కార్యాలయాలలో అధికారులు ఎటువంటి అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలకు నిత్యం అవసరం ఉండే పనులను వెను వెంటనే పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడి భవనాల నిర్మాణలను తొందరగా ముగించే విధంగా చూడాలని కోరారు, అంగన్వాడి ప్రాధాన్యత అంశం అని తెలిపారు. అంగన్వాడీలో ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రెగ్నన్సీ మహిళలకు అందించే ఆహారం పట్ల మాట్లాడుతూ నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించాలని జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. వికలాంగులకు అందించే వాహనాలు, రుణాల పట్ల అర్హత ఉన్న వారికే అందించే విధంగా చూడాలని సంబంధిత శాఖ అధికారులు. ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశంలో, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి మన్నె ప్రభాకర్ మండలాల రెవెన్యూ అధికారులు డివిజన్ కు సంబంధించిన ఆయా శాఖల అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయంలో చోరీ చేసిన నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు

### సబ్ ఇన్స్పెక్టర్ బోజ్జ మహేష్

**ఎల్లారెడ్డి, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణంలో నెల రోజుల క్రితం అయ్యప్ప స్వామి దేవాలయంలో తాళం పగలగొట్టి గుడిలో ప్రవేశించి దొంగతనం ప్రయత్నం చేసిన దొంగని గురువారం ఎల్లారెడ్డి పోలీసులు పట్టుకొని అతని వద్ద నుంచి తాళం పగల కొట్టడానికి ఉపయోగించినటువంటి ఇనుప రాడును స్వాధీనం పరుచుకొని దొంగని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. నిందితుడు లింగంపేట మండలం ఎక్కపల్లి గ్రామానికి చెందిన మాలోత్ గణేష్ గా గుర్తించామని, ఇతను గతంలో లింగంపేట, తాడ్వాయి, నాగిరెడ్డిపేట్, దేవన్ పల్లి వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేసి గతంలో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిని అయ్యప్ప గుడిలో అమర్చిన సీసీ కెమెరాల్లో చిక్కిన నిందితుని ముఖ చిత్రం ఆధారంగా నిందితున్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.



## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ.

**రుద్రూర్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బ గాంధీ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఎంపీడీఓ సురేష్ బాబు, స్థానిక వైద్యాధికారిణి డా. అవేషా సిద్ధిక మాత్రలు వేశారు. ఈ మాత్రలను 1-19 సం.లోపు పిల్లలకు వేయవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీహెచ్ ఈ వో డిజెగ్, సూపర్ వైజర్లు రవి, సుమతి,సావిత్రికి ఆరోగ్య ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

**సదాశివనగర్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, డంప్ యార్డ్, నర్సరీల పనులను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. మండల కేంద్రంలోని డంప్ యార్డ్ ను సందర్శించి సెగ్రిగేషన్ వల్ల వస్తున్న ఆదాయం తక్కువగా ఉన్నదని, డ్రై వేస్ట్ ఇంకా బాగా జరిపి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. ధర్మారావు పేటలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నర్సరీని సందర్శించి ఇంకా మెరుగుపరచాలని, మొక్కల బ్లాక్ లు క్రమపద్ధతిలో పెట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కల్వరాల హై స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయినట్లు చెప్పారు. ఎంపిపిఎస్ పాఠశాలలో 50 శాతం మేరకు పనులు పూర్తయినట్లు గుర్తించారు.



త్వరగా పనులు పూర్తి చేసి, ఎంబి రికార్డు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ కింద ఇంటింటా నీటి కుళాయి సర్వే పనులు ఎంతవరకు వచ్చాయి. ఎలా చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శిని అడుగగా డోర్ లాక్ ఉన్నవి. పెండింగ్ ఉన్నాయని త్వరలో సర్వే పూర్తి చేస్తామని పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ కు వివరించారు. క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని మళ్లీ పరిశీలిస్తానని అధికారులు ప్రగతిలో ఉన్న పనులు శరవేగంతో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాప్రసాద్, ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఎంపిఓ సురేందర్ రెడ్డి, ఎంఈఓ యూసుఫ్, మిషన్ భగీరథ డీఈ,ఏ ఈ, పంచాయత్ రాజ్ అధికారులు పాల్గొన్నారు.



## నూతన ప్రధానోపాధ్యాయుడిని సన్మానించిన ఉపాధ్యాయులు

**బిక్కనూర్, జూన్ 20, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా బదిలీపై వచ్చిన ప్రేమ్ గిరని గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ గిరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను గోపికృష్ణ, సంగీత, సంధ్య, సిఆర్పి ఈశ్వర్, రాజేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గోల్కొండ లలిత, సి ఎ రజిత పాల్గొన్నారు.

